www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం
16 మార్చి 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు
జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను.
తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు..
సమకాలీన రాజకీయాలు, సామాజిక
అంశాలపై అవగాహన ఉండి..
రాయగల వారికి 'కలంజ్యోతి'
సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# మళ్లీ నేనే సీఎం

- మొదటిసారి బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతో ఓటు వేశారు
- రెండోసారి మా మీద నమ్మకంతో ఓటు వేస్తారు
- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళతాం
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ హాట్ కామెంట్స్



**కలంజ్యోతి, హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్రానికిరెండోసారి తానే సీఎంగా ఎన్నిక కావడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మీడియా సీఎం రేవంత్ చిట్ చాట్ లో మాట్లాడారు. 'మొదటిసారి ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకతతో మాకు ఓటు వేసారు. కానీ రెండోసారి మాత్రం మాపై నమ్మకంతోనే ఓటు వేస్తారు' అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తన ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న ప్రజల గురించి మాట్లాడుతూ, 'సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు. మేము ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. పథకాల అమలులో ఎటువంటి లోటు ఉండదు' అని అన్నారు. 'నేను స్టేచర్ (వ్యక్తిగత ఎదుగుదల) గురించి కాదు, స్టేట్ ఫ్యూచర్ (రాష్ట్ర భవిష్యత్తు) గురించి ఆలోచిస్తున్నాను' అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెద్ద ఎత్తున రుణమాఫీ చేయడం తమ ప్రభుత్వ ప్రాముఖ్యత అని సీఎం పేర్కొన్నారు.

'25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ అమలు చేశాం.. ఒకే కుటుంబంలో నలుగురు ఉంటే, రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య కోటి వరకు ఉంటుంది.. అంతేకాకుండా, మేము కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తాం. వారు ఇప్పుడే మాట్లాడకపోయినా, ఓటు మాత్రం మాకే వేస్తారు' అని ధీమా వ్యక్తం చేశారు.

తన అంచనాలు నిజమవుతాయని, గతంలో తాను చెప్పింది ఎంత నిజమైందో, భవిష్యత్తులో కూడా అదే జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. "గతంలో నేను చెప్పిందే జరిగింది. భవిష్యత్తులో నేను చెప్పిందే జరుగుతుంది' అని పేర్కొన్నారు. భారతదేశంలో రాబోయే జనాభా లెక్కలు, డిలిమిటేషన్ (ప్రాంతాల పునర్విభజన) పై కూడా సీఎం రేవంత్ రెడ్డి విశ్లేషణ ఇచ్చారు. '2026 నాటికి జనాభా లెక్కలు పూర్తవుతాయి. 2027 లో కేంద్రం వాటిని నోటిఫై చేసే అవకాశముంది.. కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ కోసం సిద్ధమవుతోంది.. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ఉండేందుకు మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి' అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో రెండోసారి ఎన్నికల్లో విజయం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. 'నేను పని చేయడాన్ని మాత్రమే నమ్ముతాను. ప్రజల కోసం కృషి చేస్తాను. ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తాను. రెండోసారి నేనే ముఖ్యమంత్రి అవుతాను' అని ఆయన స్పష్టం చేశారు.



# కార్పొరేషన్లకు రూ.6 వేల కోట్లు

- రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లబ్ధి
- ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు మేలు
- సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం

2లో

## మండలంలో అభివృద్ధి పనులకు
# రూ.1.2కోట్ల నిధులు



- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి

2లో



## మండలంలో అభివృద్ధి పనులకు రూ.1.2కోట్ల నిధులు

**కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కలంజ్యోతి, మల్యాల :**

మల్యాల మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు కోసం ఉపాధి హామీ కింద రూ. కోటి 2 లక్షలు నిధుల మంజూరు చేయించినట్లు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని బల్వంతాపూర్ లంబాడిపల్లి, ముత్యంపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బల్వంతాపూర్ లో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. లంబాడిపల్లిలో లంచ్ లో పాల్గొని అక్కడ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ముత్యంపేట గ్రామంలో శివాజీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తో ఫోటోలు దిగడానికి పార్టీ శ్రేణులతో పాటు, ప్రజలు ఎగబడ్డారు. బిగ్బాస్ ఫేమ్ గంగవ్వ బండి సంజయ్ ని కలిశారు. కాగా, పలువురు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బొడిగే శోభ, సుద్దాల దేవయ్య, తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపిఒ ప్రవీణ్, జగిత్యాల డిఎస్పి రఘుచందర్, స్థానిక సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ కుమార్, బీజేపీ అధ్యక్షుడు గాజుల మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, నాయకులు బొట్ల ప్రసాద్, వెంకటస్వామి యాదవ్, నేరేళ్ల శ్రవణ్ రెడ్డి, సురేష్, గంగారాం, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరాంకి భారతరత్న ఇవ్వాలి

**బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ దాగిళ్ల దయానంద్ రావు**

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం 91వ జయంతి సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నుంచి బస్టాండ్ వరకూ, బస్టాండ్ నుండి బస్ డిపో వరకూ, బస్ డిపో నుండి బాబు జగ్జీవన్ రాం భవన్ వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా బస్టాండ్ దగ్గర మాన్యవర్ కాన్షీరాం చిత్రపటానికి, అంబేద్కర్ కూడలిలో బాబాసాహెబ్ డా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ సెంట్రల్ కో ఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు మాట్లాడుతూ మాన్యవర్ కాన్షీరాం దేశంలో ఉన్న బహుజన కులాలు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో ఎన్నో పోరాటు చేశారని గుర్తుచేశారు. ఆ పోరాట ఫలితంగానే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు వచ్చాయని తెలిపారు. దేశ బహుజనుల తన జీవితాన్ని అంకితం చేసిన కాన్షీరాంకి 'భారత రత్న' ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇంచార్జీలు బీసమోళ్ళ యోసేఫ్, పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జీలు కొత్తపల్లి కుమార్, కృపానందం, అసెంబ్లీల అధ్యక్షులు సి. కళ్యాణ్, బొల్లి కురుమయ్య, గుద్దటి మల్లయ్య, బాలు, మహిళా నాయకులు సరస్వతి, అన్ని మండలాలు నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్లకు రూ.6 వేల కోట్లు

**రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి**



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :**

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రూ.6 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రూబీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మస్జిద్ల ఇమామ్, హఫీజ్, మౌజన్ లను పూలమాలలు శాలువాలతో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సమన్యాయం కల్పించాలని లక్ష్యంతో రూ.6వేల కోట్లు కేటాయించడం గాక మరో రెండు వేల కోట్లను కేటాయించి బ్యాంకుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతకు నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మత సామరస్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. ఇఫ్తార్ పార్టీకి విచ్చేసిన ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

**జామా మసీద్ కు రూ.50 లక్షలు – జూపల్లి కృష్ణారావు**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పురాతన జామా మసీద్ అభివృద్ధికి సాంస్కృతిక శాఖ ద్వారా రూ.50 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుర్ రెహమాన్ మజీద్ కు నిధులు కేటాయించాలని కోరగా అందుకు స్పందించి ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. అనంతరం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో ముస్లింల కోసం షాదిఖాన కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ కోసం నిధులు మంజూరు చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్, గద్వాల మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత, నాగర్ కర్నూల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం మైనారిటీ మత పెద్దలు సాదిక్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, యాకుబ్ బావాజీర్, షేక్ ఫరీద్ అహ్మద్, హబీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ నిధుల దందా



**రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు**

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ నిధుల దందా సాగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు ఆరోపించారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన కూనబోయిన రవికి మంజూరైన రూ.60వేల చెక్కుని రహీంఖాన్ పేటకు చెందిన కత్తి రవి ఖాతాలో జమ చేసుకుని కాంగ్రెస్ నాయకులు గద్దలెక్క పంచుకున్నారని విమర్శించారు. వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎల్.శ్రీనివాస్ చెందాడు.. ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యానికి మంజూరైన రూ.26000ల చెక్కును ఆ గ్రామ నాయకులు.. మరో గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాస్ అనే వ్యక్తి పేరు మీద జమ చేశారు. అనంతరం సదరు నాయకుడు ఫోన్ పే ద్వారా తీసుకున్నాడని ఆరోపించారు. ఈ దందాలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమేయం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే రహీంఖాన్ పేట సీఎం ఆర్ఎఫ్ చెక్కు గోల్ మాల్ మాల్ విషయములో అసలు దొంగలను వదిలి ఒక గ్రామ స్థాయి నాయకుడిని సస్పెండ్ చేశారన్నారు. అసలు దొంగలను సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేసు నమోదు చేయించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య ప్రధాత అని చెప్పుకునే ఎమ్మెల్యే కవ్వంపల్లి నియోజకవర్గంలో గిసొంటి పనులేందని ప్రశ్నించారు. మీరు ఏ తప్పు చేయకుంటే ఏసీబీ విచారణ జరిపించి మీ విశ్వసనీయతను నిరూపించుకోవాలి సవాల్ విసిరారు. ఇప్పటి వరకు సుమారు రూ.50 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం జరిగినట్లు సమాచారం ఉందన్నారు. మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం జరుగుతుందని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని కోరారు. ఈ చెక్కుల కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిద్ధం వేణు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లం వెంకన్న, సాదుల్, కొట్టే వెంకన్న, ఒల్లలా రవి, కూనబోయిన రఘు, కూస నరేష్, దయ్యాల మహేష్, సదువాల సత్యం, సదువాల పర్శరాం, కాదుపాక రాములు, మోండయ్య తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి 3
ఆదివారం 16.03.2025 General News



## ఏఐతో విద్యాబోధన ప్రారంభం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని మండల విద్యాధికారి సునీతారాణి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు అభ్యసన స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా, కంప్యూటర్ సహాయంతో విద్యార్థులకు, స్వయంగా భాషా సామర్థ్యాలు సాధన చేయడం ద్వారా ఆంగ్లభాషపై పట్టు సాధించవచ్చునని ఎంఈఓ అన్నారు. అంతేకాకుండా తెలుగు భాష ద్వారా ఆంగ్లాన్ని నేర్చుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రవిప్రకాష్ రావు, సీఎస్ హెచ్ఎం మార్కండేయ అధ్యాపక బృందం కొమురయ్య, రాజ్యప్రభ, శ్రీదేవి రాధిక, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజు నాయక్, సిఆర్పి హిమసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యకు దీటుగా సర్కారు విద్య



### నిర్మల్ కలెక్టర్ అభిలాష

**కలంజ్యోతి, నిర్మల్ :**
ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యా బోధన జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. నిర్మల్ గ్రామీణ మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ శనివారం ప్రారంభించారు. విద్యార్థులకు కృత్రిమ మేధ ద్వారా ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడం, గణితం సబ్జెక్టుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మల్ జిల్లాలో 16 ప్రభుత్వ పాఠశాలలలో ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించినట్లు తెలిపారు. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు కృత్రిమ మేధ ఆధారిత విద్యా యాప్‌లు, ప్లాట్‌ఫామ్‌లు ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి, మెరుగుపరిచేందుకు ప్రత్యేక పాటాలను సూచిస్తాయని తెలిపారు. కృత్రిమ మేధ ఆధారిత యాప్‌లు కథలు, వీడియోలు, ఆటల ద్వారా పిల్లలలో చదవడం, లెక్కించడం మీద ఆసక్తిని పెంచుతాయని, కృత్రిమ మేధస్సును వినియోగించుకుని, ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్యలో నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య, విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజేందర్, విద్యాశాఖ అధికారులు సలోని, ప్రవీణ్, లింబాద్రి, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముత్తారం గ్రామంలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఊరడి జేపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఊరడి యుగంధర్ రెడ్డి, దేవరాజు శంకర్, మ్యాక స్వామి, ఏనుగు సత్తిరెడ్డి, రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## కందికట్కూర్ ఎంపీపీఎస్ విద్యార్థుల ప్రతిభ


**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూరులో విద్యార్థులు సంవత్సరం మొత్తంలో నేర్చుకొని అనుసరించిన కార్యక్రమాలను అద్భుత  అద్భుతమైన ఆంగ్ల ప్రావీణ్యంతో, ప్రదర్శనలతో కూడిన కార్యక్రమాలను ప్రదర్శించారు. పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా మండల ఎంఈఓ బన్నాజి, చిట్యాల శ్రీనివాస్ గౌడ్, గాలి పెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పావని, వంతడుపుల పీఎస్ ఉపాధ్యాయులు జలంధర్ రెడ్డి, భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన ఏ సరోజనకు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రిజ్వాన బేగం, రమేష్, ఏపీసీ చైర్మన్, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

### సీపీఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని సీపీఎస్ఎస్ జాతీయ అధ్యక్షుడు జెర్రిపోతుల పరశురామ్ డిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన ఈ నెల 26న చలో ఢిల్లీ కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరశురామ్ మాట్లాడుతూ దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్బీఐని సృష్టించి, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు.అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీపై ముద్రిచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న, దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్, సీపీఐ  మండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్తి ప్రవీన్, బీఆర్ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్, తొండా వెంకన్న, పండి గణేష్, స్వామి, రమేష్, శ్రీను, నాని, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** శివంపేట మండలంలో పోతుల బొగుడ గ్రామానికి చెందిన నీరుడి భిక్షపతి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలో నిరుపేదలకు ఏ ఆపదవచ్చిన తానున్నట్లు భరోసా కల్పిస్తున్నారు. కార్యక్రమంలో ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కూలీలకు ఇబ్బందులు కలుకుండా చర్యలు

## డీఆర్డీఓ రఘువరన్

**కలంజ్యోతి, మల్యాల :** వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు నీడ, నీరు, ప్రథమ చికిత్స అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ రఘువరన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న ఖండిత కందకాల పనులు, అజోల్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# డీటీఎఫ్ మండల శాఖ ఏకగ్రీవం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో డీటీఎఫ్ సర్వసభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఆర్ రామేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో మండల శా అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల రమేష్ ను ఏకగ్రీవంగా ప్రకటించారు. సమావేశంలో జిల్లా కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి రెడ్డి, హరిప్రసాద్, మధు, రమేష్, స్వప్న, సునీత పాల్గొన్నారు.



# పద్యకవి వెంకట్ కు డాక్టరేట్

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, ఉపన్యాసకులు, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాద్, నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి.వెంకట్ కు తెలుగు సాహిత్య గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ సారెగ స్టూడియోలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఈ పురస్కారం అందజేశారు. ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ చైర్మన్, డా.ఆలూరి విల్సన్, సినీనటులు పసునూరి శ్రీనివాస్, సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరిండెంట్ డా. పీవీపి అంజనీకుమారి, స్పెషల్ పోలీస్ ఆఫీసర్, సినీసింగర్ ప్రేమారెడ్డి, ఇందిర ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.ఇందిర ల చేతులమీదుగా అందుకున్నారు.

# సహాయక చర్యల పురోగతిపై సమీక్ష

## ఎస్ఎల్బీసీ టన్నెల్లో కొనసాగుతున్న మృతదేహాల వెలికితీత పనులు



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :**

ఎస్ ఎల్బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో 8మంది మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా.. మిగితా ఏడుగురి మృతదేహాల కోసం సహాయక చర్యల కొనసాగతున్నాయి. ఈ నేపథ్యంలో పనుల పురోగతిపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఎస్ఎల్బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాలు, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, అవసరమైన మార్పులను అమలు చేస్తున్నట్లు, సహాయక బృందాల ఉన్నతాధికారులు ప్రతి రోజు టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశాన్ని చేరుకొని సహాయక బృందాలకు చేయాల్సిన పనిపై మార్గనిర్దేశం చేస్తూ, సహాయక బృందాల మధ్య సమన్వయంతో పనులు వేగంగా జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అత్యాధునిక రోబోటిక్ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. అన్వి సంస్థ అభివృద్ధి చేసిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా, 30 హెచ్ పీ సామర్థ్యం గల పంపుతో అనుసంధానమైన వాక్యూమ్ ట్యాంక్ ఉపయోగించి నీటితో కూడిన బురద, మట్టిని తొలగించనున్నట్లు, తెలిపారు.టన్నెల్లో 24 గంటలు నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారిని, గుర్తించేందుకు అన్ని ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నట్లు వివరించారు. సమీక్షలో ఆర్మీ అధికారులు పరీక్షత్ మేహార, సింగరేణి మైండ్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు నిరంజన్, డాక్టర్ హరీష్, జీఎస్ఐ అధికారులు తప్లియాల్, హైడ్రాధికారులు కడవర్ డ్రాగ్స్ స్క్వాడ్, ర్యాట్ హోల్ మైనర్స్, ఎస్ డీఆర్ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్

- అసౌకర్యాల నడుమ ముల్కనూర్ శనివారం అంగడి
- కనీస సౌకర్యాలు లేక ప్రజల ఇక్కట్లు
- లక్షల్లో ఆదాయం ఉన్నా.. పట్టించుకోని అధికారులు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ లో అతిపెద్ద సంత. ఈ సంతకు దశాబ్దాల చరిత్ర ఉంది. ప్రతి శనివారం జరిగే ఈ సంత ద్వారా రూ.లక్షల్లో ఆదాయం వస్తుంది. అన్ని వర్గాల వ్యాపారులు సంతకు చేరుకొని దుకాణాలు ఏర్పాటు చేసుకుంటారు. పశువులు, గొర్రెలు, కోళ్లు, చేపలు, కూరగాయలు, బట్టలు, మంచాలు, తలుపులు, ద్వారాలు వంటి వ్యాపారాలు నిర్వహిస్తారు. ఇక్కడ వారానికి లక్షల్లో వ్యాపార లావాదేవీలు జరుగుతాయి. ఏటా వేలం రూ.లక్షల్లో ఉంటుంది. ఇంత ఆదాయం వస్తున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. సంతలోని వాటర్ సమస్య, పశువులు తాగేందుకు నీరు ఉండడం లేదు. ఇప్పటికైనా అధికారులు ఈ సంతను అభివృద్ధి చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.





### మహిళల బాధ వర్ణనాతీతం

ప్రతి శనివారం జరిగే సంతలో కనీస సౌకర్యాలు లేవు. సంతకు వచ్చే మహిళలు, వృద్ధులు కాలకృత్యాలు తీర్చుకోవాలంటే పొలాలు, ముళ్లపొదలు చాటుకు వెళ్లాల్సిందే. తాగేందుకు మంచినీరు లేక ఇక్కట్లు పాలవుతున్నారు. ఉన్నా నీరు తాగేందుకు పనికి రాదు. నేలపై దుకాణాలు ఏర్పాటు చేయడంతో వర్షాలు పడేటప్పుడు సరుకులు తడిసిపోతున్నాయి. సంతకు వచ్చే రైతులు, ప్రజలు కూడా వర్షంలో తడవకుండా చెట్ల కిందకు పరుగెత్తాల్సిందే.


– మదేవి

కలంజ్యోతి 5
ఆదివారం 16.03.2025 General News

## అండర్ డ్రైనేజీ పనుల ముసుగులో

# ఇసుక దందా!

### ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దల సభ నేత?!



**కలంజ్యోతి నాగర్ కర్నూల్ :** జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ పనుల ముసుగులో మున్సిపల్ కార్యాలయలంలో  పనిచేస్తున్న అధికారి ఆశీస్సులతో మాజీ కౌన్సిలర్, అతడి అనుచరుడు అక్రమంగా ఇసుకను డంపు చేసి లక్షల రూపాయలను అర్జించినట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని  ప్రధాన రహదారి గుండా వేసే అండర్ డ్రైనేజీ పనులకు రూ.25 లక్షలు మంజూరు చేయగా పనులను ప్రారంభించిన సదరు నేతలు అధికారి అండదండలతో వందల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని వివిధ చలాన్ల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఇసుకను డంపు చేసి ఇతరులకు టిప్పర్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా విక్రయించినట్లు సమాచారం. సుమారు వందల క్యూబిక్ మీటర్ల ఇసుకతో మూడు  కోట్ల పైగా కాంట్రాక్టులు చేయొచ్చని అలాంటి అంచనాలు అధికారులతో ఉన్నప్పటికీ అధికార పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో కుమ్మక్కు కావడం వల్లే అదనంగా ఇసుకను తరలించేందుకు అనుమతులు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మున్సిపాలిటీలో జరిగే పలు అక్రమాలకు సదరు మాజీ కౌన్సిలర్ కారణమని విమర్శలు పెద్దల సభలో ప్రాతనిత్యం వహిస్తున్న జిల్లాకు చెందిన నేతకు పలువురు కార్యకర్తలు వివరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీళ్ల ద్వారా ఓటు పరంగా లాభం లేకున్నా.. టౌన్ లో ఓట్లు పోయే విధంగా ఉందని కార్యకర్తలు ప్రజలు విమర్శిస్తున్నారు. వివిధ మరమ్మత్తుల పనులలో కూడా వీరి ప్రమేయంతో భారీగా అంచనాలు పెంచేసి ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేసినట్లు తెలిసింది.



Cinema
కలంజ్యోతి
ఆదివారం 16.03.2025



# నితిన్ కోసమే చేశా!

బ్యాడ్మింటన్ లో స్టార్ క్రీడాకారిణిగా రాణించిన గుత్తా జ్వాలా హీరో నితిన్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించిన విషయం తెలిసిందే. గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలోని ఈ స్పెషల్ సాంగ్ తాను చేయడానికి కారణం హీరో నితన్ అని గుత్తా జ్వాలా చెప్పుకొచ్చారు. తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుత్తా జ్వాలా ఈ విషయాన్ని వెల్లడించారు. నితిన్ కోసం, ఆయన పట్టుబట్టడం వల్లే ఆ సాంగ్ చేశానని తెలిపారు. హీరో నితిన్ తనకు మంచి స్నేహితుడని గుత్తా జ్వాలా చెప్పారు. ఓసారి పార్టీ జరుగుతుండగా తన సినిమాలో సాంగ్ చేయాలని కోరాడన్నారు. అప్పుడు తప్పించుకోవడానికి సరే అన్నానని, పార్టీ ముగిశాక ఆ విషయమే మర్చిపోయానని తెలిపారు. అయితే, మూడు నెలల తర్వాత నితిన్ తన దగ్గర మళ్లీ ఆ సాంగ్ ప్రస్తావన తీసుకొచ్చాడని, సాంగ్ ఫైనల్ అయిందని, చిత్రీకరణ త్వరలో ప్రారంభిస్తాం రెడీగా ఉండాలని చెప్పాడన్నారు. అప్పుడు నేను చేయలేనని చెబితే నితిన్ ఒప్పుకోలేదని, సాంగ్ లో తాను ఉండాల్సిందేనని పట్టుబట్టాడని తెలిపారు. తాను ఆ సాంగ్ లో కనిపించడం వల్ల నేషనల్ మీడియాలో ఆ సినిమా గురించి ఆర్టికల్స్ వచ్చాయని, సినిమాకు మంచి ప్రచారం జరిగిందని గుత్తా జ్వాలా చెప్పారు.